01ATP05FF_01ATP05FF.qxd 05-07-2023 PM 11:26 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 06 జూలై 2023 పేజీలు : 04

ఛ్ఛ..ఏమి కొనలేం... తినలేం..!

- కొండెక్కిన కూరగాయలు
- మార్కెట్‌లో బంగారం కంటే వేగంగా పెరుగుతున్న కూరగాయల ధరలు
- సామాన్యుడు కొనలేని స్థాయికి చేరిన నిత్యావసర ధరలు
- వర్షాభావం వల్లే ఈ పరిస్థితి అంటున్న రైతులు

నల్లమాడలో వెలవెల బోతున్న కూరగాయల మార్కెట్

నల్లమాడ జూలై 05 ప్రభాతవార్త,

తీవ్ర వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల కూరగాయల పంటల సాగు తగ్గిపోవడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. వర్షాలు లేక పంటలు ఎండిపోయి దిగుబడులు తగ్గుతున్న దృష్ట్యా వాటి ధరలు నియంత్రణ కాకుండా అమాంతం పెరుగుపోతున్నాయి. సాధారణంగా ఈ సీజన్‌లో వర్షాల ప్రభావంతో టమోటాల దిగుబడి ఎక్కువై తగ్గిపోతుండడంతో టమోటాల మద్దతు ధర కోసం రైతులు అందోళనలు చేపడుతుండడం ఆనవాయితీగా వస్తోంది. కాని అందుకు విరుద్ధంగా సకాలంలో వర్షాలు కురవక పోవడంతో కూరగాయల ధరలు ఎన్నడు లేనంత స్థాయికి ధరలు చేరుకున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో క్యారెట్ రూ200, కిలో బీన్స్ రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.150, కిలో టమోటాలు రూ.120లకు చేరడంతో సామాన్యుల దినసరి సంపాదనకు పెరుగుతున్న ధరలకు పొంతన లేకుండ పోతోంది. నిరపేద కుటుంబాలు మాత్రమేకాకుండ, చిరుద్యోగులు,ప్రైవేట్ కొలువులు చేసే మధ్యతరగతి కుటుంబాలకు పెరిగిన నిత్యావసరాలు, కూరగాయల ధరలు భారంగా మారాయి. ఇప్పటికే ఓ వైపు ప్రభుత్వాలు పెట్రోలు, డీజలు, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచడంతో నిత్యవసర వస్తువులతో పాటు కూరగాయలు ధరలు అధికమయ్యాని, ధరలు నియంత్రిచడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పలువురు విమర్శిస్తున్నారు. ఇదే విధంగా వర్షాభావ పరిస్థితులు మరికొద్దికాలం ఇలాగే కొనసాగితే ప్రస్తుత మార్కెట్‌లో బంగారం ధరలు పెరుగుతున్నట్లు కూరగాయల ధరలు కూడ నానాటికి పెరుగుతూ సామాన్యులు కొనలేని స్థాయికి చేరుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ప్రస్తుతం సగటున ఒక పరిమిత కుటుంబానికి వారానికి సరిపడే కూరగాయలు కావాలంటే 300 రూపాయలు కావాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో పంటలు పండక పోవడంతో పట్టణాల్లో సైతం వ్యాపారాలు తగ్గుముఖం పట్టాయి. చిరు వ్యాపారులు, కార్మికులు దినసరి ఆదాయం ప్రస్తుతం 150రూపాయలు కూడ దాటడంలేదు. ఇక గ్రామాల్లో దినసరి కూలీ 100రూపాయలు మించి లభించక పోవడంతో పాటు నిత్యావసర ధరలు నింగినంటడడంతో సామాన్యులకు జీవనం భారమవుతోంది. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోవడం ఓ వైపు పంటల దిగుబడి తగ్గిపోతుండడంతో 80శాతం పైగా ఉన్న పేదలు పౌష్టికాహారానికి దూరమయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇలాంటి సంక్షోభాన్ని నివారించి, నియంత్రణ చేసి సామాను ్యలకు సమతుల అహారం అందించడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సీఎం జగనన్న పర్యటనను జయప్రదం చేయండి

- సీఎం జగనన్న బహిరంగ సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు పెద్దిరెడ్డి , ఉషాశ్రీ చరణ్

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు, కలెక్టర్

అనంతపురం, జూలై 5 ప్రభాతవార్త బ్యూరో

మహానేత రైతు బాంధవుడు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వైఎస్ఆర్ రైతు దినోత్సవం సందర్భంగా ఈ నెల 08వ తేదిన కళ్యాణదుర్గంకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణం కంబదూరు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ ఏర్పాట్లను, హెలీప్యాడ్ ప్రాంగణంను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు అనంతరం ఆర్‌డిఓ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వీరితోపాటు రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్సీలు వాల్మీకి మంగమ్మ, శివరామరెడ్డి, ఎమ్మెల్యేలు, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, గుంతకల్లు వెంకట్రామిరెడ్డి, రాయదుర్గం కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉరవకొండ విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తదితరులు ఉన్నారు.

రైతులను నేరస్తులుగా చిత్రీకరిస్తూ

కేసులు పెట్టడం బాధాకరం..!

- ప్రశాంతమైన ఉరవకొండ ప్రాంతంలో 365 రోజులూ 30 పోలీస్ యాక్టేంటి
- ప్రభుత్వంపై ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఫైర్
- రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో బైటాయింపు
- శనివారంలోపు కేసు ఎత్తేయకుంటే జైల్‌బరో నిర్వహిస్తామని అల్టిమేటం

పోలీస్ స్టేషన్‌వద్ద మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త

శాంతియుతంగ, న్యాయం కోసం అధికారుల కాళ్ళు కూడా పట్టుకొంటూ ఆందోళనలు చేసిన రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిని నేరస్తులుగా చిత్రీకరించడం బాధాకరమని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీమా కోసం చిన్నముష్టూరు సచివాలయం ముందు జాతీయ రహదారిలో కూర్చొని మంగళవారం ఆందోళనలు చేసిన రైతులపై ఉరవకొండ పోలీసులు ఐపీసీ 341, 188 కింద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఎమ్మెల్యే బుధవారం ఉదయం పార్టీ కార్యాలయం నుండి రైతులు, పార్టీ శ్రేణులతోపాటు ర్యాలీగా పోలీస్ స్టేషన్ చేరుకొని రైతులపై పెట్టిన కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బైటాయించారు. ఈ సందర్భంగా సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామిను రైతులపై కేసులు ఎలా పెడతారని నిలదీశారు. కేసును ఎత్తివేయడమో లేక మాపై కూడా కేసులు పెట్టి జైలుకు పంపడమో చేయాలని రోజుకు 100 మంది అరెస్టు కావడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. భయంకరమైన లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చినపుడు కేసులు పెట్టడం సహజమని అంతేగాని ఇలా తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి నిరసన తెలిపిన రైతులపై కాదన్నారు. మీరు సుమోటోగా పెట్టిన కేసు కాబట్టి వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సీఐ ఎస్ఐలు ఎమ్మెల్యేను నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆయన కేసు ఎత్తివేయాలని డిమాండ్‌కు కట్టుబడటంతో డీఎస్పీ యు.నరసింగప్పకు ఫోన్‌చేసి విషయాన్ని వివరించి ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడించారు. శనివారం వరకు గడువిస్తమని ఆలోపు కేసు ఎత్తివేయకుంటే జైల్ బరో నిర్వహిస్తామని అప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకు పంపుతారో తేల్చుకుంటామని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అల్టిమేటం జారీ చేసి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, వి.సుంకరత్నమ్మ, ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేశ్వర్లు, యర్రగుంట్ల వెంకటేశులు, నెట్టం రాంబాబు, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, బి.సి.మారెన్న, సుభాష్ చంద్రబోస్, పి.రాజేష్ పాల్గొన్నారు.

సామాన్యులను నియంత్రించడానికి 30 పోలీస్ యాక్టును వినియోగిస్తున్నారు:

భయంకరమైన శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైనపుడు 30 పోలీస్ యాక్ట్ అమలు చేసి కేసులు పెడతారని ప్రశాంతమైన ఉరవకొండ ప్రాంతంలో మాత్రం ఏడాదిలో 365 రోజులూ పోలీస్ యాక్ట్ అమలులో ఉందంటూ ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన నిరసన తెలియజేసే హక్కును పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం హరిస్తోందని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ వాపోయారు. పోలీస్ స్టేషన్‌లో బైటాయింపు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గడిచిన 4 సంవత్సరాల కాలం నుండి 30 పోలీస్ యాక్ట్‌ను పొడగిస్తూ వస్తున్నారంటే రాష్ట్రంలో శాంతిభద్రలు లేవని ప్రభుత్వమే ఒప్పుకొంటోందన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి రోడ్డుపై కూర్చొని నిరసన తెలియజేయడమనేది ఒక మార్గమన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్, ప్రధాని మోదీ కూడా రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపిన వారేనని గుర్తుంచుకోవాలన్నారు. నిరసనకారులు ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించినపుడు, కొట్లాడటానికి వచ్చినపుడు కేసులు పెట్టాలిగాని ప్రశాంతంగా న్యాయం కోసం అధికారుల కాళ్ల సైతం పట్టుకొని నిరసన తెలియజేసే వారిపై కేసులు పెట్టడం ఏంటి ప్రశ్ ్నంచారు. టీడీపీ ప్రభుత్వంలో రైతులకు పంటనష్టం, బీమా రెండూ అందించామని నాడు ప్రతిపక్ష పార్టీలు, రైతులు తమ సమస్యలపై నిరసనలు తెలియజేసినపుడు నాటి ప్రభుత్వం ఎప్పుడూ కేసులు పెట్టలేదని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు.

'సంఘ' భంగం..! మనుగడ ప్రశ్నార్థకం..!

మూడు గ్రామైక్య సంఘాల్లో రూ.14.30 లక్షలు పక్కదారి..!

- 2015-18 మధ్యన చోటు చేసుకున్న అవినీతి..! - 'వార్తా' పత్రిక కథనంతో అధికారులల్లో చలనం

సిబ్బంది అవకతవకలపై అధికారులను నిలదీస్తున్న మహిళలు

ఏంపీఎంతో పాటు ఎసైకి ఫిర్యాదు చేస్తున్న మహిళలు

తాడిపత్రి,జులై5, ప్రభాతవార్త

గ్రామీణ పేదరిక నిర్మూలనకు,మహిళా సాధికారతకు మార్గం చూపాల్సిన స్వయం సహాయక సంఘాల నిర్వహణ గాడి తప్పుతోంది. ఉన్నతాధికారుల చోద్యం, క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణా సిబ్బంది అవినీతి వెరసి స్వయం సహాయక సంఘాల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలు తీసుకొని తిరిగి చెల్లించిన సొమ్మును పక్కదారి పట్టిస్తున్న సిబ్బందిపై పర్యవేక్షణ లేకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా చలామణి అవుతోంది. యాడికి మండలంలోని నగరూరు,తూట్రాళ్లపల్లి, పుప్పాల తాండాల్లోని మూడు గ్రామైక్య సంఘాల్లో రూ.14.30 లక్షలు పక్కదారి పటి ంచిన సిబ్బంది వైనం ఈ ఏడాది మే 4న 'వార్తా' పత్రికలో ప్రచురితం కావడంతో అధికారుల్లో కదలిక మొదలైంది.2015-18 మధ్య కాలంలో చోటు చేసుకున్న ఈ అక్రమాలపై ఈ ఏడాది మే 6 నుంచి దశల వారీగా విచారణ సాగుతోంది.

పేద మహిళల సొమ్ము పక్కదారి..!

యాడికి మండలంలోని నగరూరుకు చెందిన వెంకటేశ్వర గ్రామైక్య సంఘం నిధులు రూ. 4.64 లక్షలు, తూట్రాళ్లపల్లికి చెందిన లక్ష్మినరసింహ గ్రామైక్య సంఘం నిధులు రూ.4.25 లక్షలు, పుప్పాలతాండాకు చెందిన సుంకులమ్మ గ్రామ సంఘం నిధులు రూ. 5.40 లక్షలు దుర్వినియోగానికి గురయ్యాయి. ఈ నిధుల దుర్వినియోగంలో అప్పటి ఎంబీకే రమేష్, వీఓఎలు లక్ష్మినారాయణ, బాలమునిలను కారకులుగా విచారణాధికారులైన ఫైనాన్స్ డీపీఎం, స్రీనిధి ఏజీఎం, ఉన్నతి ఏపీఎమ్‌లు తేల్చారు. ఉన్నతి నిధులు రూ. 14,20,446లు, వీఓ నిధులు రూ.9,918 లు వంతున మొత్తం రూ. 14.30 లక్షలు దుర్వినియోగమైనట్లు ఆలస్యంగా గుర్తించిన అధికారులు ఎంబీకే రమేష్‌ను సస్పెండ్ చేసి దుర్వినియోగానికి గురైన నిధుల రికవరీపై దృష్టి సారించారు. అయితే రికవరీకి మార్గం కనిపించక పోవడంతో పీడీ ఆదేశాల మేరకు నగరూరు, తూట్రాళ్లపల్లిలకు చెందిన మహిళలతో కలసి ఏపీఎం చంద్రశేఖర్ నిధుల దుర్వినియోగానికి పాల్పడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ పోలీసు స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు.

:చిక్కులు వీడవు..సంఘాలు సాగవు..!

తమ పేదరికాన్ని నిర్మూలించుకోవడానికి, స్వయం సమృద్ధి సాధించుకోవడానికి నగరూరు,బోగాలకట్ట, పుప్పాల తాండా, తూట్రాళ్లపల్లికి చెందిన గ్రామీణ మహిళలు ఉన్నతి నిధుల నుంచి రుణాలు తీసుకున్నారు. పేద మహిళల సొమ్ము ఇలా పక్కదారి పడుతున్నా పర్యవేక్షణ లేకపోవడంతో మూడు గ్రామైక్య సంఘాల్లోని స్వయం సహాయక సంఘాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. మహిళల రుణాల చెల్లింపులు బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నాయా లేదా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లిప్తత ప్రదర్శించడంతోనే ఇలాంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని స్వయం సహాయక సంఘాల సభ్యులు వాపోతున్నారు. 2015-2018 మధ్య కాలంలో పనిచేసిన మండల,క్లస్టర్ స్థాయి అధికారుల నిర్లక్ష్యంపై కూడా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పలు సంఘాల మహిళలు కోరుతున్నారు. దుర్వినియోగమైన నిధులు రికవరీ అయ్యేదెన్నడూ మా సంఘాలు ముందుకు సాగేదెన్నడు అని బాధిత సంఘాల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

:ఆర్థిక నేరం కింద కేసులు నమోదుకు చర్యలు

మూడు గ్రామైక్య సంఘాలకు చెందిన రూ. 14.30 లక్షల నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై ఆర్థిక నేరం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని పీడీ నరసింహారెడ్డి గత నెల 23న యాడికి ఏపీఎం చంద్రశేఖర్‌ను ఆదేశించారు. సెర్ప్ ఉద్యోగుల ఉపాధి, నియమ నిబంధనలు, షరతులు-2009 ఉల్లంఘన కింద ఎంబీకే రమేష్, వీఓఎలు లక్ష్మినారాయయణ, బాలమునిలపై గ్రామైక్య సంఘం లీడర్ల ద్వారా కేసు నమోదు చేయించమని పీడీ ఆదేశించినట్లు ఏపీఎం చెబుతున్నారు. డిసెంబరు 2015లో రామమూర్తి ఏపీఎమ్‌గా ఉన్న కాలంలో ఈ రుణాలు మంజూరు చేయగా 2018లో హేమలత ఏపీఎమ్‌గా ఉన్న కాలంలో రికవరీ కావాల్సి ఉందని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ఎస్‌సీ, ఎస్టీలకు దేవాలయ ప్రవేశం అడ్డుకుంటే కఠిన చర్యలు

-ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయండి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, జులై 05, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎస్‌సి, ఎస్‌టి ప్రజలను దేవాలయాల్లోకి రాకుండా అడ్డుకుంటే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరున్‌బాబు హెచ్చరించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ తోపాటు మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్‌సి, ఎస్‌టి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ మెంబర్లకు సూచించారు. 15 రోజుల్లోపు శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని సేకరించాలని పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖను ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఎస్‌సి, ఎస్‌టి గ్రామంలోను స్మశాన వాటిక ఉండేలా చూడాలని, అందుకు అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. వారం రోజులలోపు ప్రక్రియ పూర్తి చేయాలని, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆయా సమావేశాల తేదీల వివరాలకు సంబంధించి జాబితాను మానిటరింగ్ కమిటీ మెంబర్లకు తెలియజేయవలసిన బాధ్యత ఆర్‌డిఓలు, తహశీల్దార్లపై ఉందన్నారు. జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి మాట్లాడుతూ, ఎస్‌సి, ఎస్‌టిలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి 24/7 పోలీస్ శాఖ విధులు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఈ సమావేశంలో తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు స్థలసేకరణ వేగవంతం చేయాలని, మడకశిర నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో స్మశాన వాటికలలు లేక ఎస్‌సి, ఎస్‌టి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు. అమరాపురంలో అసలైన వారికి పొసెషన్ ర్టిఫికెట్లు ఇళ్ళు కేటాయించారని, అయితే ఆ స్థలంలో వర్షంవల్ల నీరు చేరడంతో ఎస్‌సి లబ్ధిదారులంతా కమ్యునిటీ హాలులో తలదాచుకుంటున్నారన్నారు. అమరాపురం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ స్థలంను నిరుపేదలకు ఇచ్చి గృహ నిర్మాణం పనులు చేపట్టాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగప్రసాద్, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, తిప్పేనాయక్, సిపిఓ విజయ్‌కుమార్, ఎస్‌డిపిఓలు వాసుదేవన్, శ్రీలత, వరప్రసాద్, శ్రీనివాసులు, డిఎస్‌పి పెనుకొండ హుస్సేన్ పీరా, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, అగ్రికల్చర్ ఎడి విద్యావతి, డిటిడబ్ల్యూఇ మోహన్‌రావు, డిఇఎస్ఓ విజయ, కలెక్టర్ సూపరింటెండెంట్ అనుపమ, ఎస్‌సి, ఎస్‌టి కమిటీ మెంబర్లు నరసింహమూర్తి, వెంకటేశు, శ్రీనివసాఉలు, గంగులయ్య, సురేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వైసీపీలో ఇద్దరు కీలక నేతలపై అధిష్టానం సీరియస్

- మాజీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూధన్‌రెడ్డి పార్టీ నుంచి సస్పెండ్

అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో ఇద్దరు వైసీపీ నేతలపై ఆ పార్టీ అధిష్టానవర్గం సీరియస్ అయింది. ఉరవకొండ వైసీపీ నేత అయిన వై.మధుసూధన్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. శింగనమల నియోజకవర్గం వైసీపీ నాయకుడు చామలూరు రాజగోపాల్‌పై కూడా సీరియస్ అయింది. వెంటనే సంజాయిషీకి సమాధానంచెప్పాలని ఆదేశాలు ఇచ్చింది.. వివరాల్లోకి వెళితే.. గత నెల 29న సొంత పార్టీ నేతలపై వై.మధుసూధన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కూడేరులో భూ అక్రమాల్లో వైసీపీ నాయకులు ఉన్నారంటూ వ్యాఖ్యలు, పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డిల మీద వ్యాఖ్యలు. మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చామలూరు రాజగోపాల్‌పై పార్టీ అధిష్టాన వర్గం సీరియస్ అయింది. శింగనమల నియోజకవర్గం చామలూరు రాజగోపాల్ వివిధ కారణాల వల్ల అసంతృప్తి గళం వినిపించారని, ఆలూరు సాంబశివారెడ్డి పై ఆరోపణ చేశారని ఫిర్యాదులు పార్టీ అధిష్టాన వర్గానికి వెళ్లింది. గత ఏప్రిల్ 23వ తేదిన ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి పై వైసీపీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డిపై చామలూరు రాజగోపాల్ ఆరోపణలు చేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో చామలూరు రాజగోపాల్‌పై కూడా పార్టీ అధిష్టానం సీరియస్ అయివారం రోజులలోపు వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇద్దరు నేతలు పార్టీ హద్దులు దాటారు అనిజిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య వెల్లడించారు. పార్టీ పరువుకు భంగం కల్గించినందుకు ఈ చర్యలు తీసుకున్నాం. పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

అనధికారానికి ఆ'స్థానం'..అధికారానికి లేదు స్థానం..!

పార్టీ నాయకులు ఆసీనులైన సభలో స్థానం దక్కక నిల్చున్న వైస్ ఎంపీపీ చెన్నప్ప

తాడిపత్రి, జులై5, ప్రభాతవార్త

కుల, మతాలకు అతీతంగా రాజ్యాధికారం అందరూ అనుభవించాలని చెప్పే రాజ్యంగోక్తులు ఆచరణలో అపహాస్యం అవుతున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించి అన్ని కుల, మతాలకు సమాన హక్కులు కల్పిస్తున్నప్పటికీ రిజర్వేషన్ల పుణ్యమా అని ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన బడుగు, బలహీన వర్గాల ప్రజా ప్రతినిధులు ఆ స్థాయిలో గుర్తింపు, గౌరవడం దక్కకపోవడం విచారకరం. ఈ విచారకర పరిస్థితికి యాడికి మండలంలోని కమలపాడులో మంగళవారం జరిగిన 'జగనన్న సురక్ష' అనే ప్రభుత్వ కార్యక్రమం వేదికగా మారింది. సాక్షాత్తు ఎమ్మెల్యే పెద్దారెడ్డితో పాటు ఎంపీడీవో లక్ష్మినారాయణ, ఉప తహసీల్దార్ బాలమ్మ వంటి అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎలాంటి ప్రాతినిధ్యం లేని నాయకులు వేదికపై ఆసీనులవగా మండల వైస్ ఎంపీపీ చెన్నప్ప ఆద్యంతం నిల్చోవాల్సి రావడం గమనార్హం.ఈ విషయాన్ని గమనించిన దళిత సంఘాలు మండిపడ్డాయి. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మండల స్థాయి ప్రజా ప్రతినిధిని ఇలా అవమానించడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల తరచూ ఎలాంటి ప్రజా ప్రాతినిధ్యం లేని నాయకులు అధికారిక వేదికలపై ఆసీనులవుతూ ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయడం యాడికి మండలంలో పరిపాటిగా మారిందని వారు విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమానికి, పార్టీ కార్యక్రమానికి తేడా తెలుసుకోకుండా వేదికలెక్కుతూ అధికారులను కూడా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని వారు హితవు పలికారు. తనను వేదికపైకి పిలవలేదని వైఎస్ ఎంపీపీ చెన్నప్ప పేర్కొనడం, తాము ప్రోటోకాల్ ప్రకారమే అందరినీ పిలిచామని అధికారులు పేర్కొనడం విశేషం.

వార్త జాతీయ దినపత్రికకు
రిపోర్టర్స్ కావలెను
అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న వార్త జాతీయ దినపత్రికకు ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.
రాయదుర్గం ఆర్.సి. ఇన్‌ఛార్జ్, ధర్మవరం ఆర్.సి. ఇన్‌ఛార్జ్, కళ్యాణదుర్గం ఆర్.సి. ఇన్‌ఛార్జ్, రాప్తాడు, ముదిగుబ్బ, గార్లదిన్నె, పెద్దవడుగూరు.
: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.
వయస్సు 40 సం॥ల లోపు
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 10-07-2023న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు
వార్త ప్రాంతీయ కార్యాలయం
డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.
: బ్యూరో : 9000931412
: బ్రాంచ్ మేనేజర్ : 9848996402

02ATP27_02ATP27.qxd 05-07-2023 PM 10:51 Page 1

కొద్దిపాటి వర్షానికే..

-గుంతలమయమైన కంచి సముద్రం రహదారి

-రాత్రి సమయాల్లో పలు ప్రమాదాలు

-పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు

గుంతలమయమైన లేపాక్షి - కంచి సముద్రం రహదారి

లేపాక్షి, జూలై 5 ప్రభాతవార్త : మండల కేంద్రం లేపాక్షి నండి కంచి సముద్రం వెళ్లే రహదారి గత మూడు రోజులుగా కురుస్తున్న కొద్దిపాటి వర్షానికి పూర్తిగా గుంతలమయమైంది. అయితే సంబంధిత శాఖ అధికారులు ఈ రహదారి విషయాన్ని పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ రహదారి కర్ణాటకకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో రోజు వందలాది వాహనాలు ఈ రహదారి వెంట తిరుగుతుంటాయి. లేపాక్షి చిన్న చెరువుకట్టను ఆనుకుని వున్న రహదారి పూర్తిగా గుంతలమయమైంది. ప్రస్తుతం బస్సులు, లారీలు తప్ప ద్విచక్రవాహనాలు, ఆటోలు ఈ రహదారిలో వెళ్లాలంటే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిలో ఏర్పడిన గుంతల్లో నీరు నిల్వ వుండడంతో అవి మరింత లోతుగా తయారయ్యాయి. పొరపాటున ద్విచక్రవాహనదారులు వేగంగా వస్తే ఆ గుంతల్లో పడి ప్రమాదానికి గురి కావాల్సిందే. ఇటీవల రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. గత ఏడాది కురిసిన వర్షాలకు చిన్నచెరువు నిండడంతో చెరువుకట్ట కింద వున్న రహదారిపై చాలా రోజుల వరకు నీరు ప్రవహిస్తూనే వుంది. ఈకారణంగా ఆతారురోడ్డు విచ్ఛిన్నమైంది. సాధారణంగా సంబంధితశాఖ అధికారులు కట్టకు పక్కన ఓ కాలువను తీసి నీటిని బయటకు పంపాల్సి వుండగా ఆ ప్రయత్నం ఏమి సంబంధిత అధికారులు చేయలేకపోయారు. దీంతో ఆ రహదారి పూర్తిగా డెబ్బతినింది ఆ రహదారి గుండా వెళుతున్న కంచి సముద్రం వాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా లేపాక్షినుండి విజెడ్‌పి ఉన్నతపాఠశాలవరకు తారురోడ్డుకుబదులుగా సిమెంట్ రోడ్డువేస్తే కొంతకాలం భద్రంగావుంటుందని పలువురు పేర్కొంటున్నారు.

వేపులపర్తి యూనియన్ బ్యాంక్ దగ్గర రైతుల కష్టాలు

వేపులపర్తి యూనియన్ బ్యాంక్

బ్రహ్మసముద్రం జూలై 05 ప్రభాతవార్త, : మండలంలోని వేపులపర్తి గ్రామంలో వున్న యూనియన్ బ్యాంక్‌లో రైతుల కష్టాలు అతా ఇంత కాదు బ్యాంక్‌కు వచ్చిన రైతులు, ఖాతాదారులకు నిరాశే ఎదురౌతుంది బ్యాంక్‌కు వచ్చిన రైతులకు నెట్‌వర్క్ కష్టాలు వెంటాడుతున్నాయి బ్యాంకుకు వచ్చిన ప్రజలు నెట్‌వర్క్ లేదని పనులు జరగక రోజు పనులు మానుకొని వచ్చిన ప్రజలు నిరాశతో వెనుతిరుగు తున్నామని ప్రజలు అంటున్నారు. ఒకపక్కనెట్‌వర్క్ సమస్యలు బ్యాంక్‌ను వెంటాడుతుంటే బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్యంగా డబ్బులు లేవని బ్యాంక్‌ల చుట్టు తిరగలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారని ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు స్పందించి బ్యాంక్‌లో సకాలంలో పనులు జరగేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు

విజెడ్‌పి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ధనశ్రీ బాధ్యతలు

బాధ్యతలు చేపట్టిన ధనశ్రీ

లేపాక్షి, జూలై 5 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలోని వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా గజ్జల వెంకట ధనశ్రీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ స్వాగతం పలికి ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య అభ్యసించడంతో పాటు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఏం వరగపెట్టారని సీఎం పర్యటన

- ఉమామహేశ్వర నాయుడు ఫైర్

- ఎల్లుండి అనంతపురంలో తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి భారీగా తరలి రండి

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జులై 5 ప్రభాతవార్త : అనం తపురం జిల్లాకు ప్రత్యేకించి కళ్యాణ దుర్గం నియోజక వర్గంలో ఏం అభివృద్ధి చేశారని ఇక్కడ పర్యటనకు వస్తున్నారని కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ప్రశ్నించారు. బుధవారం అనంతపనురం జిల్లా, కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమామహేశ్వర నాయుడు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని రంగాలను విచ్ఛిన్నం చేశారని ప్రకృతి వనరులను యదేచ్ఛగా దోచుకుంటూ లూటీ చేసిన మంత్రి ఉషశ్రీ చరణ్‌కు మద్దతు పలికేందుకు జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారా అంటూ ఆయన ప్రశ్నించారు. పాలనలో అన్ని విధాలా విఫలమైన జగన్‌మోహన్‌రెడ్డి ఏం మొహం పెట్టుకుని కళ్యాణదుర్గం వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను ఏ మాత్రం నెరవేర్చలేదని సీఎం పర్యటనను నిరసిస్తూ ఈ నెల 7న తలపెడుతున్న అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి భారీ కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో ఈ నెల 10వ తేదిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కంబదూరు, జూలై 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషల్ పాఠశాలలో ఈ నెల 10వ తేదిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి సత్యనారాయణ, గంగాధరలు మీడియాకు తెలిపారు. బుధవారం తిమ్మాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికారుజున ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సత్యనారాయణ మాట్లాడుతూ 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు పరీక్షల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఆ రోజు నగదు బహుమతులను అందజేస్తామని తెలిపారు. ప్రధానంగా పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రింటర్ ఇచ్చామని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

10వ తరగతి సప్లిమెంటరీలో తప్పిన విద్యార్థులకు అడ్మిషన్

లేపాక్షి, జూలై 5 ప్రభాతవార్త : మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పిలిపించుకుని రీ అడ్మిషన్ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు సుధామణి తెలిపారు. ఈ సంద ర్భంగా 10వ తరగతిలో తప్పిన విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికావడమే కాకుండా భవిష్యత్తులో ఇబ్బంది పడతారనే ఉద్దేశ్యంతో వారికి 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యే విధంగా తర్ఫీదు ఇస్తామని తెలిపారు.

రాబిస్ మందులు వినియోగించుకోండి

బొమ్మనహాళ్, జులై 5 ప్రభాతవార్త : మండలంలోని పలు గ్రామాలను గురువారం రాబిస్‌టీకాలు వేయబడునని మండలపశువైద్యాధికారి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అన్ని గ్రామాలలో గల జంతువులు వాటితోపాటు పెంపుడు కుక్కలు వీధి కుక్కలకు సైతం టీకాలు వేయబడునని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకుని రాబోవు సీజన్‌లో వచ్చే రోగాల నుంచి ప్రజలు వారిని వారే కాపాడుకోవడానికి అవకాశం ఉందని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేస్తున్నట్లు వారు తెలిపారు.

పరీక్ష రుసుము తగ్గించండి

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హిందూపురం టౌన్, జులై 5 ప్రభాతవార్త : శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థుల పరీక్షా ఫీజును తగ్గించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ ప్రస్తుతం వున్న పరీక్షా రుసుమును రెండింతలు పెంచుతూ విద్యార్థులపై ప్రభుత్వం భారం మోపుతోందన్నారు. విద్యార్థులకు వసతిదీవెన పథకం పేరుతో డబ్బులు ఇచ్చి పరీక్ష రుసుము పేరుతో వారి నుండి రెండింతలు వసూలు చేస్తోందని ఆరోపించారు. పెంచిన పరీక్ష రుసుము వెంటనే తగ్గించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, హర్షకుమార్, భగత్, తరుణ్, పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

నృత్యం చేస్తున్న విద్యార్థిని

హిందూపురం, జులై 5 ప్రభాతవార్త : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని ఎన్ఎస్‌పిఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి అన్నారు. బుధవారం కళాశాల వార్షికోత్సవం, విద్యార్థుల వీడుకోలు సభను కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రగతి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఇంటర్న్‌షిప్ అనుభవంతో మరిన్ని నైపుణ్యాలు అభ్యసించి ఉద్యోగాలు సాధించుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన సహాయ వాణిజ్య పన్నుల అధికారి గిరిధర్, ఉర్దూభాష సంఘం అధ్యక్షులు రఫిక్‌లు పోటీ పరీక్షల నిమిత్తం కళాశాల గ్రంథాలయానికి ఒక సంవత్సరం పాటు పత్రికలకోసం 10వేలరూపాయలను విరాళంగాఅందచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రథమస్థానంపొందిన బిఎ, బిఎస్సి, బికాం విద్యార్థినిలకు బంగారు పతకాలను ప్రకటించారు. అనంతరం విద్యార్థినిల సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ తిరుమలమ్మ, అధ్యాపకులు శ్రీధర్, వెంకటేశులు, యశోధ, తదితరులు పాల్గొన్నారు.

నేడు కిరికెరలో గ్రామసభ

హిందూపురం టౌన్, జులై 5 ప్రభాతవార్త : వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూరక్ష పథకంపై హిందూపురం రూరల్ కిరికెర గ్రామ సచివాలయంలో గురువారం తహశీల్దార్ హసీనాసుల్తానా అధ్యక్షతన గ్రామసభ నిర్వహించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. రీ సర్వే ప్రకారం రైతుల యొక్క భూముల విస్తీర్ణాలు తదితర అంశాలపై గ్రామసభ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ గ్రామసభలో రైతులు పాల్గొని ఏవైనా అభ్యంతరాలు వుంటే తెలపాలని కోరారు.

అంగరంగవైభవంగా శ్రీభీమలింగేశ్వరస్వామి రథోత్సవం

- గోవింద నామస్మరణతో మారుమ్రోగిన గడేకల్లు

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

విడపనకల్లు, జులై 5 ప్రభాతవార్త : మండలంలోని గడేకల్లు శ్రీభీమలింగేశ్వరస్వామి మహా రథోత్సవం అంగరంగవైభంగా బుధవారం సాయం త్రం జరిగింది. సంస్థానంలో స్వామివారి మూలవిరాట్టుకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మడుగు తేరుకు పూజలు చేసి రథాన్ని లాగారు. సాయంత్రం శ్రీభీమలింగేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను అధిష్ఠించి రథం ముందర ప్రధానంగా వ్రతంగా హోమము నిర్వహించి గోవింద నామస్మరణతో రథాన్ని లాగారు. ఆలయం ఆవరణం నుండి పురవీధుల్లో భక్తులు రథాన్నిలాగి అక్కడినుండి తిరిగి యదాస్థానానికి చేర్చారు. రథోత్సవం తిలకించడానికి భారీ ఎత్తున జనం తరలివచ్చి అరటి, నిమ్మకాయలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవాన్ని చూడడానికి మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రా ష్ట్రాల భక్తులే కాకుండా ఉరవకొండ సమీపంలోని భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కరణం పుష్పావతి, వైసిపి నాయకుడు కరణం భీమ్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బసన్న, భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. సిఐ శేఖర్, ఎస్ఐ వెంకటస్వామి బందోబస్తు నిర్వహించారు.

ఈ నెల 7వ తేది పంటబీమా చెల్లింపుపై కలెక్టరేట్ వద్ద ధర్నా

- మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిరూరల్, జులై 05, ప్రభాతవార్త : పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం మినహా ఏ మండలంలోను రైతులకు బీమా రాలేదని, ఇందుకు నిరసనగా పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి ఈ నెల 7వ తేదిన జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. బుధవారం అమడగూరులో ధర్నా నిర్వహించగా గురువారం ఓడి చెరువులో ఆయా మండల కేంద్రాల్లోని టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులకు మద్దతుగా ధర్నా చేపట్టి పరిహారం అందేలా చూస్తామని, అదే విధంగా అన్ని మండలాల్లో ప్రభుత్వ హౌసింగ్ నిర్మాణాల్లో జరుగుతున్న అక్రమాలు, లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో పూర్తిగా అలసత్వం, ఫించన్ల నిలిపివేత తదితర సమస్యలపై టిడిపి ఆధ్వర్యంలో దర్నాలు చేసి ప్రజలకు మద్దతుగా నిలబడడం జరుగుతుందన్నారు. కావున టిడిపి శ్రేణులు ఈ పోరాటానికి భారీగా మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని, అన్ని నియోజకవర్గ స్థాయి టిడిపి ఇంచార్జ్‌లు, రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, మండల కన్వీనర్లు, ముఖ్యనాయకులు, మహిళలు, ముఖ్యనాయకులు, మహిళలు, టిడిపి కుటుంబసభ్యులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. ఈ నెల 8వ తేది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్యాణ దుర్గం పర్యటనకు వస్తున్నందున అప్పటిలోపు అన్ని మండలాల బీమా నివేదికలను ఉమ్మడి జిల్లాల వ్యవసాయాధికారులు, కలెక్టర్ల ద్వారా వైకాపా ప్రజా ప్రతినిధులు తెప్పించుకొని కలసికట్టుగా ముఖ్యమంత్రిని ఒప్పించి రైతులకు పంటల బీమా అందేలా చూడాలని టిడిపి తరఫున డిమాండ్ చేస్తున్నట్లు పల్లె తెలియజేశారు.

న్యాయం కోసం పోరాటం చేస్తే అక్రమ కేసులు పెట్టడం దారుణం

-ఏపీ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్

విలేఖరులతో మాట్లాడుతున్న కురుగుంట మనోహర్

ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త : నష్టపోయిన అన్ని పంటలకు బీమా మంజూరు చేయాలని రైతులు ఆందోళనలు చేస్తే పోలీసులు కేసులు పెట్టడం దారుణమని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్ వాపోయారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. వెఎస్సార్ ఉచిత పంటల బీమా పథకంలో లోపాలు సవరించి పరిహారం ఇవ్వాలని రైతులు అడిగితే జీర్ణించుకోలేని ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని విమర్శించారు. ఉద్యమాన్ని అణచివేయడంపై చూపే శ్రద్ధ సమస్యలను పరిష్కరించడంపై చూపితే హర్షిస్తామన్నారు. రైతులపై పెట్టిన కేసులు తక్షణం ఎత్తివేసి నష్టపోయిన పంటలన్నింటికీ పరిహారం ఇవ్వని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

పెద్ద కౌకుంట్లలో శ్రీ సత్యసాయి కార్మికుల నిరసన

-న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్న కార్మికులు

పెద్దకౌకుంట్లలోని శ్రీ సత్యసాయి పంప్‌హౌస్‌వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలోని శ్రీ సత్యసాయి తాగునీటి సరఫరా పంప్‌హౌస్‌వద్ద బుధవారం తొలిరోజు కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ జూన్ 27న ప్రభుత్వం ఇచ్చిన మెమోను ఉపసంహరించుకోవాలని, బకాయిపడ్డ 3 నెలల వేతనాలు ఇవ్వాలని, 16 నెలల ఈఎస్ఐ, 7 నెలల పీఎఫ్, రెండు సంవత్సరాల బోనస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఎల్అండ్‌టీ సంస్థ ఇవ్వాల్సిన గ్రాడ్యువిటీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదివరకటి తరహాలోనే సత్యసాయి వాటర్ సప్లయి స్కీమ్‌ను ప్రభుత్వమే 70శాతం నిధులు ఇచ్చి నిర్వహించాలన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త

ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడిను నిరశిస్తూ ఏబీవీపీ నిర్వహించిన పాఠశాలల బంద్ బుధవారం ఉరవకొండలో విజయవంతం అయింది. పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛంధంగా బంద్ పాటించగా తెరిచివుంచిన ప్రభుత్వ పాఠశాలలను ఏబీవీపీ నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహేష్‌కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడి కొనసాగుతోందని, యూనిఫారమ్‌లు, పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నా అధికారులు స్పందించడంలేదన్నారు. తల్లిదండ్రుల నడ్డివిరుస్తూ యూనిఫామ్‌లకు, పుస్తకాలకు వేలకు వేలు దోచుకొంటున్నారన్నారు. పాఠశాలల్లో ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలని నిబంధనలున్నా అమలుకు నోచుకోవడంలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగావున్న 30వేల ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలని, మధ్యాన్నం భోజన ం నాణ్యత పెంచాలని, మౌళిక వసతులు మెరుగుపర్చాలని, ప్రైవేటు పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో చలనం లేకపోతే వివిధ రూపాల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధీర్, మారుతి, శేఖర్, మధు, చంద్రశేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యసేవలు అందించండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, జులై 5, ప్రభాతవార్త : హిందూపురంలోని జిల్లా ఆసుపత్రి నందు రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో అన్నిరకాల రికార్డులు సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రహరీ గొడపడగొట్టే విషయమై పరిశీలించాలని డిహెచ్ఎస్‌నికలెక్టర్ ఆదేశించారు. రోగులకు నాణ్యమైన సేవలు, మంచినీటి సరఫరా, తదితర వాటిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ మెంబర్ గంగిరెడ్డి మాట్లాడుతూ, ఆసుపత్రిలో డ్రిల్లింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని, గార్బెజ్ బయోవేస్ట్ ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. దుర్వాసన రాకుండా నిత్యం శుభ్రం చేయాలని, సిబ్బంది మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, డ్యూటీ డాక్టర్లు సమయపాలన చేయాలని, రాత్రి పూట్ల డాక్టర్లను ఏర్పాటుచేయాలన్నారు. పోస్టుమార్టం గదిని నూతనంగా నిర్మించేలా చూడాలని, సిటీ స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని, ఆర్థోపెడిక్ డ్రిల్లింగ్ మిషన్, ఐటి సర్జన్ ఛైర్, ఇంటర్నెట్ కనెక్షన్, ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్, ఆక్సిజన్ రీఫిల్లింగ్, ల్యాబ్ ఐటమ్స్ తదితర అంశాలకు సంబంధించి కమిటీ ఆమెదించడం జరిగింది. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి. నాయక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రోహిల్‌కుమార్, ఆర్ఎంఓ రుక్మిణమ్మ, హెడ్ నర్స్ సౌదామిని, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ మెంబర్‌లు సుదర్శన్, శ్రీకాంత్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ నాగోబులేసు, పాల్గొన్నారు.

హాజరైన వైద్యఆరోగ్యశాఖ అధికారులు

రెండవిడత సమావేశంలో 50 అక్రిడేషన్లు మంజూరు

జిల్లా అక్రిడేషన్ కమిటీ సమాశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, జులై 05, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా రెండవ విడత అక్రిడేషన్ కమిటీ సమావేశంలో నందు 50 నూతన అక్రిడేషన్లను కమిటీ ఆమోదించింది. బుధవారం జిల్లా అక్రిడేషన్ కమిటీ ఛైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధ్యతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు మొదటి, రెండవ విడతల్లో జిల్లా వ్యాప్తంగా 298 మందికి 2023-24 సంవత్సరానికి గాను అక్రిడేషన్లను కమిటీ ఆమోదించింది. ఈసందర్భంగా ప్రైవేటు పాఠశాలల యందు మీడియా ప్రతినిధుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీతో ఉచిత విద్యను కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఇన్‌చార్జ్ డిఇఓ రంగస్వామిని ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన డిపిఆర్ఓ వేలాయుధం, ఆర్‌టిసి ఆర్ఎం మధుసూధన్, మీడియా ప్రతినిధులు సి.పుల్లయ్య, రామాంజినేయులు, భాను పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటా ప్రచారం చేస్తున్న తెదేపా నాయకులు

కరపత్రాలను పంపిణి చేస్తున్న దృశ్యం

ధర్మవరం, జూలై 5, ప్రభాతవార్త: పట్టణంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటి ప్రచారంలో ప్రజలకు తెలుపుతూ, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో పేదవారి బతుకులు అతలాకుతలం అయ్యాయని, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, విద్యుత్ ఛార్జీలు పెంపు, ఇంటీ పన్ను పెంపు, ఆర్టీసీ ఛార్జీటు పెంపు, చెత్త పన్ను విధింపుతో దేశంలోనే పన్నుల పెంపులో వైసీపీ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని పట్టణ తెదేపా నాయకులు వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర పార్టీ ఆదేశానుశారం నేడే భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను 21వ వార్డు సిద్దయ్యగుట్టలో తెదేపా నాయకులు ఇంటింటా పంపిణి చేసి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ఎటువంటి ఛార్జీలు గాని, పన్నులు గాని పెంచడం జరగలేదని ప్రజలే నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, పని కుమార్, పురుషోత్తం గౌడ్, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా పురందరేశ్వరి నియమకం పట్ల హర్షం

అమరాపురం, జూలై 5, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందరేశ్వరిని నియమించడం పట్ల బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.ఆర్.హనుమంతరాయప్ప, నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్.హనుమంతప్ప, మండల బిజెపి నాయకులు సిహెచ్.హనుమంతరాయ, ఈరన్న, రమేష్, డాక్టర్ చంద్రశేఖర్‌లు హర్షం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ గెలుపు కోసం పురందరేశ్వరి నాయకత్వంలో సమిష్టిగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. రాష్ట్ర మాజి ముఖ్య మంత్రి కిరణ్ కుమార్‌రెడ్డిని బిజెపి పార్టీ జాతీయ కార్యదర్శిగా నియమించడం పట్లా వారు హర్షం వ్యక్తం చేశారు.

అంగన్వాడి కేంద్రాలను తనఖీ చేసిన ఎంపీపీ

అంగన్వాడి కేంద్రాన్ని తనఖీ చేస్తున్న ఎంపీపీ

అమరాపురం, జూలై 5, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను అమరాపురం ఎంపీపీ, కెంకర ఈరన్నలు బుధవారం ఆకస్మికంగా తనఖీ చేశారు. అమరాపురం పట్టణంలోని 5, 6, 8, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా ఎంపీపీ తనఖీ నిర్వహించి పిల్లల హాజరు, ఆదేవిధంగా గర్భవతుల సంఖ్య తెలుసుకోవడంతో పాటు

03ATP05_03ATP05.qxd 05-07-2023 PM 11:30 Page 1

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి వినతిపత్రం

అనంతపురం, జులై 5 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థలో పనిచేస్తున్న, పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్ కార్మికులు, రెగ్యులర్, కోవిడ్, మలేరియా, గార్బేజ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం అనంతపురం నగరంలో ఉదయం మస్టర్ అనంతరం ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు కార్మికులందరు కలిసి టవర్ క్లాక్ బ్రిడ్జి దగ్గర నుంచి కార్మికుల అందరూ ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నివాసం వద్ద చేరుకుని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శిలు వెంకట్ నారాయణ, ముత్తుజ, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటఎం నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మున్సి పల్ కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తా మని, సమాన పనికి సమాన వేతనం తోపాటు రెగ్యులర్ కార్మికులకు సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచిచ నాలుగు సంత్సరాలు ముగిసిన మున్సి పల్ కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కాలేదన్నారు. కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పెన్షన్లు, అమ్మఒడి తదితర పథకాలు అమలు కాని వారికి కమిషనర్ తోను, సచివాలయ సిబ్బందితో యూనియన్ జిల్లా ట్రెజరరర్ ఆది నారాయణ, నగర అధ్యక్ష కార్యదర్శిలు బండారు ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, ట్రెజరర్ లక్ష్మి నరసమ్మ, నగర ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, శేషేంధ్ర కుమార్, వరలక్ష్మి, రవి, ఆంజినేయులు, నల్లప్ప, రాజు, ఆది, రాఘవేంద్ర, రామాంజినేయులు, కిరణ్, నారాయణ, భవాని, కృపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఏపి మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు నేతలు

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందించడమే ప్రభుత్వ జగనన్న లక్ష్యం
జగనన్న సురక్షలో ప్రజాప్రతినిధులు, అధికారులు

అనంతపురం రూరల్, జూలై 05 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షతో పేదలందరికి ప్రభుత్వ పథకాలు మరిన్నీ అందించడం జరుగుతుందని ఆకుతోటపల్లి సర్పంచ్ గురుప్రసాద్,ఎంపిటీసి1 కెపి.సోమశేఖర్‌రెడ్డి అధికారులు మల్లికార్జున, శ్రీనివాసరెడ్డి,రాజా,నల్లప్పపేర్కొన్నారు.అనంత రూరల్ మండలం ఆకుతోట పల్లి పంచాయితీలోని సచివాలయం2లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ గురుప్రసాద్, ఎంపిటీసి కెపి.సోమశేఖర్‌రెడ్డి అధ్యక్షతన టీం3 అధికారులు శ్రీనివాసరెడ్డి,డిటీ రాజా,నల్లప్ప నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎదురైన సమస్యల కు పరిష్కారం చూపామని ఇంక ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటీ పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమంను చేపడుతున్నామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ ఫలాలు అంది ంచడమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. జూలై 1 నుంచి నెల రోజుల పాటు చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు కుల,ఆదాయ,జనన,మరణ,వివాహ,కుటుంబ సభ్యుల,ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్‌కు పోన్ నెంబర్ అనుసంధానం, పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల్డ్ మాపింగ్ వంటీ 11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రుసుం లేకుండా ఉచితంగా అందివడం జరుగుతుందని అందులో భాగంగా నేడు సచివాలయం2 పరిధీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆదాయ పత్రాలకు 194 మంది,కుల పత్రాలకు 226 మంది ధరఖాస్తు చేసుకోగా వారి అందరికి ఉచితంగా ఆ ప్రతాలు అందిం చడం జరిగిందన్నారు. వీటీ ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.. అనంతరం ఎంపిటిసి కెవి.సోమశేఖర్‌రెడ్డి సచివాల యం 2 పరిధీలో సిసి రోడ్లు లేక ప్రజ లు ఇబ్బందులు పడడం జరు గుతుందని కావున సిసి రోడ్లను మం జూరు చేయాలని అధికారుల దృష్టికి తీసుకపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, పంచాయితీ కార్య దర్శి రమాదేవి, విఆర్ఓ హనుమంతు,యానిమేటర్లు శ్రీలేఖ,ఉమాదేవి, సచి వాలయ సిబ్బంది,వలంటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు

జగనన్న సురక్ష పథకంతో పేదప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువ
జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్‌రెడ్డి

అనంతపురం రూరల్,జూలై05ప్రభాతవార్త:

జగనన్న సురక్ష పథకంతో పేదప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం జరుగుతుందని ఇటుకలపల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి,ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుబ్బారెడ్డి ,అధికారులు మల్లికార్జున ,వై.పుల్లయ్య,భాష తెలిపారు.బుధవారం జగనన్న సురక్ష కార్యమ్రంను ఇటుకలపల్లి సచివాలయంలో సర్పంచ్ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన అధికారులు నిర్వహించి జగనన్న సురక్షలో11 సేవలకు ధరఖాస్తు చేస్తున్న వారికి మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద వాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహ న్‌రెడ్డి ఈ పఢకంను ప్రవేశ పెట్టడం జరిగిందని అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు,ఫలానా పథకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజులు పాటు ప్రతి ఇంటీకి వచ్చి మీ సమస్యలు తెలుసుకుని ఈ పథకంలో 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగాఅందివడం జరుగుతుందని కుల, ఆదాయ,జనన,మరణ,వివాహ,కుటుంబ సభ్యుల,ధ్రువీ కరణ పత్రాలు,మ్యుటేషన్ లావాదేవీలు,ఆధార్‌కు పోన్ నెంబర్ అనుస ంధానం పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల్డ్ మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రుసుం లేకుండా అంది వడం జరుగుతుందని వారం రోజుల పాటు ప్రతి ఇంటీకి తిరిగి తెలపడంతో ఆ సేవలకు ధరఖా స్తు చేసుకున్న వారికి నేడు అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవల పత్రాలను అందివడం జరిగిందన్నారు. ఈ పథకం ప్రజలకు మరింత రక్షగా ఉంటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయడం జరుగుతుందని కావున ఈ పథకంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ రకాల పత్రాలకు ధరఖాస్తు చేసుకున్న 190 మందికి మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మారెప్ప,పంచాయి తీకార్యదర్శి మల్లికార్జునరెడ్డి,ఉప సర్పంచ్ నారాయణ,విఆర్ఓ రవివర్మ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు,వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షకార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ భాస్కర్‌రెడ్డి.

తుంగభద్ర వరద నీటికి సమాంతర కాలువ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి

శింగనమల,

జులై 5 ప్రభాతవార్త

తుంగభద్ర వరద నీటికి సమాంతర కాలువ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఏపి రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్జీఓ హాల్‌లో నిర్వహి ంచిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం నుంచి వచ్చే నీరు అత్యంత ప్రాధాన్యమని, తుంగభద్ర నీటి సామర్థ్యం 133 టీఎంసీలు, కానీ దాదాపు 33 టీఎంసీలు పూడికతో ఉన్నందున మనకు రావాల్సిన నికర జలాలు 32 టీఎంసీలలో కేవలం 20 టీఎంసీలే ప్రతి సంవత్సరం రావడం జరుగుతోందని, కావున రాష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించి సమాంతర కాలువ ఏర్పాటు చేయాలని, జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు తాగునీటి, సాగునీటి అవసరాలు తీర్చాలని ఆయన పేర్కొన్నారు.

మాట్లాడుతున్న డి.చిన్నప్ప యాదవ్

శుభకార్యానికి హాజరైన డేగల

శింగనమల,

జులై 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ ఇంటిలో జరిగిన శుభ కార్యక్రమానికి బుధవారం అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి హాజరయ్యారు. ఆయనతోపాటు టీడీపీ నేతలు మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెద్ద నాగముని, సి.వెంకటేష్, దండు విజయ్‌కుమార్, ముంతా వెంకటేష్, చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, సురేంద్రకుమార్, ముండిపోగుల ఎరిస్వామి, దాల్ వీరనారాయణ తదితరులు హాజరయ్యారు.

చిన్నారికి కానుకను అందజేస్తున్న డేగల కృష్ణమూర్తి

కిడ్నీ బాదితురాలకు ఆర్థిక సహాయం

బుక్కరాయసముద్రం జూలై 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని గాంధీనగర్ లో నివాసం ఉంటున్న దళిత మ హిళ ముత్యాలక్క గత కొది రోజుల నుండి కిడ్నీల వ్యాది తో భాదపడుచున్నది.గత వారం నుండి వ్యాధి అదికం కావడంతో ఆమేను అనంతపురం సూపర్ స్పెషాలిటి ఆసుపత్రికి తరలించారు.మానవత దృఎ్తతంతో వైసిపి రాష్ట్ర మహిళ విభాగ కార్యదర్శి మనేరి కొండమ్మ పరమేష్ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి తన వంతు సహాయంగ రూ 3000లను అందజేశారు.కిడ్నీ బాదితురాలకు భర్త చనిపోవడం జరిగింది.ఆమేకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు. పెద్దకోడలు చనిపోయినది,కొడుకులు ఇద్దరు అప్పులుచేసి ఊరువదిలి వెల్లిపోయారు. పలల్ల ఆలన పాలన రోజురోజుకు భారమైతాఉంది,ఆ పిల్లలను కూడ ఈమే చూసుకుంటంది.రెక్కాడితేగాని డొక్కాడదు.ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబ భారం ఎక్కువైయింది ఎవరైన దాతలు ఆర్థిక సహాయం చేయాలని కోరుచున్నారు.ఆర్థిక సహాయం చేసేవారు ఈ నెంబర్ 7675951302 కి ఫోన్‌చయాలని బాదితురాలు కోరుచున్నది.

కిడ్నీ బాదితురాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మనేరికొండమ్మ

ఫెయిల్ అయిన విద్యార్థులకు పున:ప్రవేశం

అనంతపురం న్యూటౌన్, జులై 5 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా చేపట్టిన పాఠశాలలో నమోదు కార్యక్రమంలో సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో పున:ప్రవేశాలు కల్పిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్, స్థానిక రాజేంద్ర మున్సిపల్ కార్పోరేషన్, కస్తూర్బా మున్సిపల్ కార్పోరేషన్ పాఠశాలలో బుధవారం డిఇఓ సమక్షంలో పాఠశాలలో చేరిన 11 మంది పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు పాల్గొన్నారు.

డిఇఓకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆర్ట్స్ కళాశాలకు జాతీయ స్థాయిలో ర్యాంకులు

అనంతపురం న్యూటౌన్, జులై 5 ప్రభాతవార్త

ఇండియా టుడే మ్యాగజైన్ వారు నిర్వహించిన సర్వేలో స్థానిక ప్రభుత్వ కళాశాల (స్వ.ప) మంచిర్యాంకులు సాధించింది. జాతీయ స్థాయిలో బిఎస్సీ విభాగంలో 118, ఆర్ట్స్ విభాగంలో 140 కామర్స్ విభాగంలో 200వ స్థాయానలను సాధించినది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.దివాకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

శుభ కార్యక్రమానికి హాజరైన దండు శ్రీనివాసులు

శింగనమల,

జులై 5 ప్రభాతవార్త

తెలుగుదేం పార్టీ శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ ఇంట్లో జరిగిన శుభ కార్యక్రమానికి బుధవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు హాజరయ్యారు. ఆయనతోపాటు టీడీపీ నేతలు సి.వెంకటేష్, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బండి పరుశురామ్, బ్యాళ్ల సుదర్శన్, బిసి సెల్ బండి పరుశురామ్, బెస్త నారాయణస్వామి, దేరంగుల శంకరయ్య, మల్లికార్జున, కాయల సురేష్‌యాదవ్, ప్రసాద్‌నాయక్, ముంతా వెంకటేష్, అట్టేశిన, రంగస్వామి, వడ్డే పవన్, సుధాకర్, ఫకృద్దీన్, ముని, ఇస్మాయిల్, బోయ నరేష్, ఆది, చంద్రకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటనారాయణ కుటుంబ సభ్యులతో దండు శ్రీనివాసులు

ఏడిసిఏ మహిళల జట్టు ఎంపిక మ్యాచ్
- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

విజయం సాధించిన జట్టు

క్రీడాకారిణి మమత

అనంతపురం, క్లాక్‌టవర్ జూలై 5,ప్రభాతవార్త: అనం తపురం క్రీడా గ్రామ ంలో అండర్ -19 , సీనియర్ జిల్లా మహి ళల ఎంపిక మ్యాచ్‌ను కోచ్ శర్మస్ వలి జట్లు లను విభజించి సెలక్షన్ మ్యాచ్‌ను నిర్వహించారు .అండర్ -19 జట్టు 44.4.ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేశారు.బి.నేహా 41,బి.అమూల్య 47 పరుగులు చేశారు.పి.మనీషా 3,ఎ.కరిష్మా 2, కె.మ మత 2 వికెట్లు తీసారు.సీనియర్ జట్టు 23.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 161 పరుగుల చేశారు.కె.మమత 66,సాయి లత 23, మహిత 25, ఎ.కరిష్మా 24 పరుగులు నాటౌట్ చేశారు.సీనియర్స్ టిమ్ 8వికెట్ల తెడాతో విజయం సాధించింది.

సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యం

పామిడి, జులై 05 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ, వార్డు సచివాలయాల పరిదిలో నెల రోజులపాటు ప్రతి ఇంటిని సందర్శించి అక్కడి సమస్యలకు పరిష్కారం చూపించటం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జగనన్న సురక్ష లక్ష్యమని జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధు సూదన్‌రెడ్డి భర్త వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని వంకరాజుకాల్వ గ్రామంలో బుధవారం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచు లక్ష్మిదేవి అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా లావనూరు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూనే అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. జగనన్న సురక్ష ద్వార ప్రతి ఇంటికెళ్ళి లబ్దిని చేకూర్చి జనన, మరణ, కుల, ఆధాయ, సిసిఆర్‌సి కార్డులు, రేషన్ కార్డులు వంటి 11 రకాల సర్వీ సులను ఎలాంటి ఫీజు లేకుండానే ఉచితంగా అందిస్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పాజీ, ఎంపీడీఓ ప్రభాకర్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఈఓ ఆర్‌డి శశికళ, ఆర్ఐ క్రాంతి కుమార్, పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర, వైసీ పీ నాయకులు నరశింహ, జోజోడే కుమార్, నీలూరు హరినాథ్‌రెడ్డి, అడ్వకేట్ దత్తు, సచివాలయ కన్వీనర్లు హుసేన్‌ఫీర, చెన్నకేశవులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం.

ప్రభుత్వం రజకుల అభ్యున్నతికి పాటుపడాలి
- రజక సంఘం జిల్లా అధ్యక్షులు లింగమయ్య

పామిడి, జులై 05 ప్రభాతవార్త

రకులను ఎస్సీ జాబితాలో చేర్చి వారి అభ్యున్నతికి పాటుపడాలని ఏపి రజక వృతి దారుల సమాఖ్య జిల్లా అద్యక్షులు లింగమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని రజక సంఘం కార్యాలయం నందు బుధవారం జరిగిన రజకుల సమావేశంలో ఈనెల 21న అనంతపురంలోని కృష్ణకళామందిర్‌లో జరుగనున్న రజక వృత్తిదారులు సమాఖ్య రాష్ట్ర సదస్సుకు సంబందించిన కరపత్రాలను లింగమయ్య విడుదల చేశారు. ముడిసరుకుల ధరలను తగ్గించి సబ్సీడీ ధరలకు అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల విభాగాల్లో దోభీ ఉద్యోగాలను రజకులకే కేటాయించాలని, దోభీ ఘూట్లను ప్రభుత్వమే ఏర్పాటు చేసి నీరు, విధ్యుత్ ఇతరత్ర సౌకర్యాలను కల్పించాలని, జనాబా ప్రాతిపదికన రజకులకు సామాజికంగా అండగా ఉండేందుకు రాజకీయ అధికారంలో తగిన ప్రాధాన్యనిస్తూ రజకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు సామాజిక భద్రతా చట్టాన్ని తీసుకొచ్చి రక్షణ కల్పించాలని 50 ఏళ్ళు నిండిన ప్రతి రజకునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని లేనిపక్షంలో హక్కుల సాధనే లక్ష్యంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతపురంలో జరుగ నున్న రజక వృత్తిదారులు సమాఖ్య రాష్ట్ర సదస్సుకు రజకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని లింగమయ్య పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా ఉపాద్యక్షులు నాగప్ప, జిల్లా నాయకులు టైలర్ శ్రీరాములు, స్థానిక అద్యక్షులు సుంకన్న, ఉపాద్యక్షులు రాజేష్, కార్యదర్శి అనీల్‌కుమార్, నాయకులు సుంకన్న పెద్దనర శింహులు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న లింగమయ్య.

ప్రజాసింహగర్జనకు లక్షలాదిగా తరలి రండి - బోడే రామచంద్ర యాదవ్

అనంతపురం న్యూటౌన్, జులై 5 ప్రభాతవార్త

ఈ నెల 23న నిర్వహించే సింహగర్జనకు లక్షలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని బోడే రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం గుంటూరు రులోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ప్రజా సింహగర్జన సభ జరుగునని, కావున ప్రజా సింహగర్జన ముఖ్య ఉద్దేశం బడుగు జీవుల బాగు కోసం అన్నదాతల భరసా కోసం అడపడుచుల భద్రత కోసం, యువత భవిష్యత్తు కోసం అరాచక పాలనపై పోరు దోపిడి నేతలపై తిరుగుబాటు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, అన్ని వర్గాల వారు ఈ రాష్ట్రంలో జరుగుతున్న టువంటి ప్రనజల స్థితిగతులు, ఆర్థిక సామాజిక రాజకీయంగా చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కావున గుంటూరు, నాగార్జున, యూనివర్సిటీ ఎదురుగా ప్రజా చైతన్య వేదికలో జరుగు ప్రజా సింహగర్జన భారీ బహిరంగ సభకు వేలాదిగా లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్య క్రమంలో బిసి సురేష్ యాదవ్, ఎస్సీ, ఎస్టీ, జేఏసి రాష్ట్ర అధ్య క్షులు సాకే హరి, పోతుల రాధా కృష్ణ, బంగి ఓబుళపతి, ఎస్సీ జన సంఘం దానుగానపల్లి కుళ్లాయప్ప, ఐఎంఎం బాషా, వాల్మీకి సంఘం ధనుంజయ, బిసి సంఘం జిట్టా రామ్మోహన్ యాదవ్, యాదవ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జీకె బాషా, రామునాయక్, రామచంద్ర, ఎస్‌కె ఓబుళేసు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ నేత యం.యం.డి.ఇమామ్

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 5,ప్రభాతవార్త: విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యలయం నందు బుధవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ దాదా గాంధీ ఆధ్వర్యంలో ఏ.పి.సి.సి రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సమక్షంలో వైసీపీ రాష్ట్ర మైనార్టీ నాయకులు యం.యం.డి. ఇమామ్‌కు కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు. ఆయన వేంట యం.యం.డి.ఏ.జిల్లా సలహా దారులు హాజీ బషీర్ అహ్మద్ కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా యం.యం.డి.ఇమామ్ మీడియాతో మాట్లాడు తూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖ ర్‌రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ,108,104, విద్యార్థులకు రియంబర్స్మెంట్ మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్,రైతులకు ఉచిత విద్యుత్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పోందితే ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రం దుల్హన్ పథకం, ఇస్లామిక్ బ్యాంక్,అన్న క్యాంటిన్,విదేశివిద్య,మైనార్టీ సబ్సిడి రుణాలు వంటి పథ కాలను ప్రక్కకు నెట్టేసి ప్రజల శాపనార్థాలు అందుకుంటున్నారన్నారు. ఆటు కేంద్రంలో బిజెపి, ఇటు రాష్ట్రంలో వున్న వైసీపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫల యయ్యాయి. వారి పాలనలో విసుగత్తిన ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన చెప్పారు. అదేవిధంగా ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేది కాంగ్రెస్ పార్టీయేనని 2024లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడానికి ప్రజలు సిద్ధ ంగా ఉన్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేస్తూ అధికారంలోకి తీసుకోని రావడానికి శక్తి వంచన లేకుండా తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని యం.యం.డి.ఇమామ్ పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో హాజీ బషీర్ అహ్మద్,ఆసిఫ్,గౌస్, ఖాజా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరిన దృశ్యం

కర్ణాటకలో సమాంతర కాలువకు అనుమతి ఇవ్వాల్సిందే
- సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో

ఎపి రైతుల ఆయకట్టుకు నిర్దేశించిన సాగునీరు సక్రమంగా రాకపోవడం కేంద్ర ప్రభుత్వం తప్పిదమని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ విమర్శించారు. తుంగభద్ర నుంచి ప్రతి ఏటా సముద్రంలోకి వదులుతున్న వరద నీటిని ఆయకట్టు ప్రాంతాలకు తరలిం చేందుకు కర్ణాటక నుంచి ఎపికి సమాంతర కాలువ నిర్మాణానికి ఆ ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, కర్ణాటకలో అక్రమంగా చేపట్టిన అప్పర్ భద్రా, నవలి ప్రాజె క్టు నిర్మాణం ఆపాలని సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలోబుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీఓ హోంలో ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, కడప జిల్లా సీపీఐ కార్యదర్శి గాలి చంద్ర, బళ్లారి జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి, సీపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి, సీపీఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ. తుంగభద్రా జలాశయం నుంచి బళ్లారి, రాయచూర్, అనంతపురం, కర్నూ లు, కడప జిల్లాలకు బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ఆయకట్టును నిర్దేశించిందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తప్పిదాలతో అందుకు కేటాయించిన నిఖర జలాలు ఏనాడ

04ATP05_04ATP05.qxd 05-07-2023 PM 11:25 Page 1

గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘతన సీఎం జగన్‌దే..

- ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జులై 5 ప్రభాతవార్త

దేశంలోనే ఎక్కడా లేని విధంగా లబ్దిదారులకు గడప వద్దకే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్ర మంలోభాగంగా నగరం లోని మంగళవారి కాలనీ, బోయ వీధులలో నిర్వహించిన కార్యక్రమాల్లో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలుగేళ్ల వైసీపీ పాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరి పాలనను అందిస్తున్నారన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు పంపించి, ఇంకా ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివ రించడం తోపాటు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని గుర్తించే కార్యక మాన్ని ముఖ్యమంత్రి చేపట్టారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల అంశంగా ఆయా సమస్యల పరిష్కారానికై జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టార న్నారు. అందులో భాగంగానే 11 రకాల దృవీకరణ పత్రాలను ప్రజ లకు ఉచితంగా అందిస్తున్నార న్నారు. ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు రోజు కొక కుట్రలు చేస్తున్నాయన్నారు. ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యంగా ము ఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగుతోం దన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాల ని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, జెసిఎస్ కన్వీనర్ కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, కార్పోరేటర్లు కొండ్రెడ్డి రాధ, రమాదే వి, లీలావతి, అనిల్‌కుమార్‌రెడ్డితోపాటు వైసీపీ నేతలు అధికారులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

ఇళ్ళనిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, జులై 05, ప్రభాతవార్త ప్రతినిధి:

గృహ నిర్మాణ శాఖ అధికారులు, సిబ్బంది ఇళ్ళ నిర్మాణాలను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయ డం ఎంతో ముఖ్యమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. బుధవారం పుట్టపర్తి పట్టణం లోని సాయిఅరామంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 45వ ఆవిర్భావ దినోత్స వంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 1979వ సంవత్స రంలో హౌసింగ్ కార్పోరేషన్ ఏర్ప డగా 44 సంవత్సరాలు పూర్తి చేసుకొని 45 యేటలోకి అడుగుపెడుతోందని, హౌసింగ్ అధికారులు తన సర్వీసులో అర్హతకలిగిన పేదవాళ్ళకు వెయ్యిమందికి తక్కువ కాకుండా అంతకంటే ఎక్కువగానే ఇళ్ళు నిర్మిస్తున్నారని, ఇది ఎంతో గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి 10,000ల ఇళ్ళు పూర్తి చేయాలని లక్ష్యం ఇవ్వడం జరిగిందని, 11 వేలకుపైగా ఇళ్ళు పూర్తి చేసి 100 శాతం కంటే ఎక్కువ గాఇళ్ళ నిర్మాణాలుపూర్తి చేశారన్నారు. మళ్ళి ఇచ్చిన 15 వేల లక్ష్యానికి 83 శాతానికిపైగా ఇళ్ళను పూర్తి చే యడం జరిగిందని, రాష్ట్ర ం లో తీసుకుంటే ఇళ్ళ నిర్మా ణంలో జిల్లా ముం దంజలో ఉందన్నారు. జిల్లాలో ఇళ్ళని ర్మాణాల్లో బాగా పని చేస్తున్న వారికి అభినందనలు తెలియజే శారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖలో పని చేసే ఉద్యో గులకు చెస్, క్రికెట్, క్యారంబోర్డ్, టగ్‌ఆఫ్‌వార్, టెన్నిస్, మ్యూజిక్ ఛైర్స్, రంగోలి క్రీడలు నిర్వహించడగా అందులో గెలుపొందిన వారికి మెమెం టోలు, సర్టి ఫికెట్లను జిల్లా కలెక్టర్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, డిఇలు నాగరాజు, షామీర్ బాషా, రంగ నాయకులు, ఎఇలు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, డిఇఓలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఘనంగా గృహ నిర్మాణశాఖ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనంతపురం కలెక్టరేట్, జూలై 5 ప్రభాతవార్త

గృహ నిర్మాణసంస్థ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అనంతపురం నగరంలోని అశోక్‌నగర్ ఇండోర్ స్టేడియంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ హాజర య్యారు. గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేశవ నాయుడు, ఈఈ సత్యనారాయణ, మేనేజర్ మద్దయ్య, డిఇలు కృష్ణారా వు, శ్రీమన్నారాయణ, లక్ష్మినారాయణమ్మ, శైలజ, ఎఇ కొండ భూషణ్, అసిస్టెంట్ మేనేజర్ అల్తాఫ్‌హుసేన్, హౌసింగ్ శాఖ ఎఇలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు. ముందుగా జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్‌చైర్ పర్స న్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రజల కనీస మౌళిక సదుపాయాల్లో ముఖ్యమైన ఇళ్ల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు చాలా హర్షనీయమని, దీనికి అనుగుణంగానే గృహ నిర్మాణశాఖ అధికారులు, సిబ్బంది కష్టపడి పనిచేస్తున్నారని నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో గృహ నిర్మాణశాఖ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురా వాలని పేర్కొన్నారు. జూలై మాసం చివరిలోపు అనంత పురం జిల్లాలో 20 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంలో భాగంగా ఇప్పటికే 16 వేల ఇళ్ల నిర్మా ణం పూర్తి చేసిన జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా పేదల అందరికి ఇళ్లు నిర్మించి ఇవ్వా లన్న ఆలోచ నతో గృహ నిర్మాణశాఖ పథకం ద్వారా 3 లక్షల నుండి 18 లక్షల వార్షిక ఆదా యం వున్న మధ్యత రగతి, ప్రభుత్వ ఉద్యోగులకు ఎంఐజి లేఅవుట్ల ద్వారా స్మార్ట్ టౌన్‌షిప్ ద్వారా రాష్ట్ర ప్రజల సొంతింటి కలను నిజం చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా రాష్ట్రంలో గూడు లేని ప్రతి పేదవాడికి పక్కా ఇళ్లు నిర్మించే బాధ్యత నిర్వహి స్తున్న గృహ నిర్మాణ సంస్థ సిబ్బంది చేసుకున్న అదృష్టం అని జెడ్‌పి చైర్‌పర్సన్ కొనియాడారు. జిల్లాలో ఇప్పటికే పూర్తయిన గృహ నిర్మాణాలు ఆగస్టు మాసంలో మెగా గృహప్రవేశాలకు సిద్దం చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలను అందచేశారు.

జ్యోతి వెలిగిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, గృహ నిర్మాణశాఖ పిడి కేశవనాయుడు

విజేతలకు బహుమతు లదజే స్తున్నచేస్తున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, గృహ నిర్మాణశాఖ పిడి

జగనన్న సురక్ష పథకాలపై అవగాహన సదస్సు

- గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల,ఎమ్మెల్సీ మంగమ్మ

గోరంట్ల,జూలై 05,ప్రభాతవార్త: జగనన్న సురక్ష కార్యక్రమంపై మండల సచివాలయ కన్వీనర్ కసిరెడ్డి నరసింహారెడ్డి(సమర),మరియు యం.యల్. ఓలు సందీప్,ప్రవీణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో బుధవారం మేజర్ పంచాయతీ సచివాలయాలు 1,2,3,4,5,లో వాలంటీర్లు, గృహసారదులు, సచివాలయ కన్వీనర్లుకు జగనన ్న సురక్ష కార్యక్రమంలపై శిక్షణా తరగతులు నిర్వహిం చారు.ఈ సందర్భంగా మండల సచివాలయ కన్వీనర్ కసిరెడ్డి నరసిం హారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయం వాలంటరీ వ్యస్థ ద్వారా 95 శాతం హామిలను అమలు చేశారని,వంద శాతం పూర్తి చేయాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థతో అనుసందానంగా సచివాలయ కన్వీనర్లు,గృహసారదులను ఏర్పాటు చేసి తద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వినయ ంగా ప్రేమ అప్యాయతతో పలకరి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆ కుటుంద పోందిన లబ్ధి,గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసం వివరించాలన్నారు.అలాగే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నెల రోజుల పాటు ఉచితంగా అందించే 11 రకాల వివిధ ధృవికరణ పత్రాల గురించి తెలిసి వారికి కివలసిన పత్రాలకు సంబందిం చిన జిరాక్స్‌లు తీసుకోని సచివాలయంలో సమర్పిం చాలన్నారు.,ఇలాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం మనపై ఉందని,అందుకే వచ్చే సార్వతిక ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించి 175కి 175 జగనన్నకు కానుకగా ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా,ఈఓ బాబు రావు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్,టౌన్ కన్వీనర్ ధనం జయ రెడ్డి,మండల కో అప్షన్ సభ్యులు జబ్బర్,అసుపత్రి కమాటీ సభ్యులు రామచంద్రారెడ్డి,ప్రతి నాయక్,ఎంపిడిస వెంకటేష్,శేఖర్,వార్డు మెంబర్ల రంగారెడ్డి,హిదాయతుల్లా,గంగాధర్,మల్లికార్జునరెడ్డి,సచివాలయ కన్వీనర్ చంద్రమౌళి,రఘునాథ్‌రెడ్డి, మురళిధర్‌రెడ్డి,గిరిధర్‌రెడ్డి, సిబ్బంది, వాలంటీర్లు,వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా హౌసింగ్ అధికారుల సేవలు అమోఘం

- జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

పామిడి, జులై 05 ప్రభాతవార్త

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా హౌసింగ్ అధికారుల సేవలు అమోఘం అని జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజ మ్మ కొనియాడారు. 45వ హౌసింగ్ డే వేడు కును పురస్కరించుకుని బుధవారం అనంతపురం అశోక్‌నగర్ లోని ఇం డోర్ సేడియం నందు జరిగిన కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజ మ్మ హౌసింగ్ ఈఈ సత్యనా రాయణ, ఉరవకొండ డిఈ అనుమప్ప, పామి డి ఏఈ అశ్వర్థను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు చేయూతను అందిస్తూ దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా జగనన్న కాలనీల ను నెలకొల్పి ఇంటి స్థలాలను కేటాయించి గృహాల నిర్మాణాలకు సహకరి స్తుండటం అత్యంత గొప్ప విషయం అన్నారు. పేదవారి సొంతింటి కళను నెరవేర్చటానికి ఇంటి స్థలాలను కేటాయించి లబ్దిదారుల ఆకాంక్ష మేరకు గృహాలను నిర్మించుకునేందుకు వెసులుబాటును కల్పించారన్నారు. జగనన్న మాట తప్పడు మడమ తిప్ప డని ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకు లను సృష్టిస్తున ్నప్పటికీ వాట న్నిం టినీ అధికమించి అనుకు న్న విధంగానే అమలు చేస్తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతే అందుకు నిదర్శనం అన్నారు. ఈ క్రమంలో జిల్లాలో ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా హౌ సిం గ్ ఈఈ సత్యనారాయణ, ఉరవ కొండ డిఈ అనుమప్ప, పామిడి ఏఈ అశ్వర్థ సేవలందించటం గర్వించదగ్గ విషయం అంటూ వారిని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో హౌసిం గ్ పిడి కేశవనాయుడు, డిఈ శ్రీమన్ నారయణ, జిల్లాలోని హౌసింగ్ డిఈ లు, ఏఈలు, డేటాఎం ట్రీ ఆపరేటర్లు, వర్కుఇన్స్ పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏఈ అశ్వర్థను సన్మానిస్తున్న దృశ్యం.

ప్రజల సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష.

పేదలకు మేలు చేయడమే ఈ పథకం ముఖ్య లక్ష్యం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం రూరల్, జూలై 05 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పేద ప్రజల సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష పథకం ను సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకరావడం జరిగిందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం రుద్రంపేట పంచాయితీలోని సచివాలయం4లో సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ అధ్యక్షతన అధికారులు శ్రీధరమూర్తి, నరసింహారెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి హాజరై ప్రభుత్వం అందించే వివిధ రకాల పత్రాల మంజూరుకు ధరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు అయిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యేశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు, ఫలానా పథకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజు లు పాటు ప్రతి ఇంటికీ వచ్చి మీ సమస్యలు తెలుసు కోవడం జరుగు తుం దని ప్రజలకు తెలిపారు.ఈ పథకంలో 11 రకాల సేవలు ప్రజలకు ఉచి తంగా అందివడం జరుగుతుందని కుల,ఆదాయ, జనన ,మరణ, వివాహ, కుటుంబ సభ్యుల,ధ్రువీకరణ పత్రాలు,మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్‌కు పోన్ నెంబర్ అనుసంధానం,పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల్డ్ మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రు సుం లేకుండా అందివడం జర ుగుతుందని ఇందులో భాగంగా సచివాలయం 4లో ఆదాయ ఎ ్రత్రాలకు 273 మంది,కుల పత్రాలకు270 మంది, ఆధార్‌కు పోన్ నెంబర్ లింక్‌కు 60,జగన న్నకు చెబుదాంకు9మంది ధరఖా స్తు చేసుకోగా వీరి అందరికి మంజూరు పత్రాలను అందజేయడం జరిగిం ్నారు. ఈ పథకంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం జరుగుతుందని కావున ఈ పథకం గురించి ప్రజ లందరు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్లు ఆల మూరు శ్రీనివాసరెడ్డి, ఎంపిటీసిలు నారాయణమ్మ, మహబూబ్‌బీ,మాజీ ఎం పిటీసి రాఘవరెడ్డి, నగర అధ్యక్షురాలు కృష్ణవేణీ, నాయకులు చంద్రశేఖర్‌రె డ్డి, సాధిక్, వెంకటేష్ నాయక్, పరదా మ,ఆది, సుధాకర్, నాగరాజు, రామ మూర్తి, రాజునాయక్, వార్డు సభ్యులు సిరోమణీ, అంజి, నాగరాజు,గోవిం ద్, సచివాలయ సిబ్బంది, వలంటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో వివిధ రకాల పత్రా లను అర్హులకు అందజేస్తున్న ఎంఎల్‌ఏ

పేదల సంక్షేమమే వైకాపా లక్ష్యం - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జులై 5 ప్రభాతవార్త

.పేదల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మూర్తిపల్లి సచివాల యం 34వ వార్డు పరిధిలోని మగ్గాల కాలనీ, పార్థసారధి కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రికలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భ ంగా మీడియాతో ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి సంక్షే మం, అభివృద్ధి రెండింటినీ సమానంగా చూస్తున్నారన్నారు. పేదలు ఆర్థిక ంగా ఎదగాలన్న సంకల్పంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టార న్నారు. గతంలో ఏనాడూ లేని విధంగా కనీవిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. అంతకు ముందు వార్డు పరిధిలోకి రాగానే ఎమ్మెల్యే సిద్దారెడ్డికి వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ పరికి నజిముున్నీసా సాధిక్, మాజీ వైఎస్‌ఆర్‌సిపి సమన్వయ కర్త ఇస్మాయిల్, వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సిద్దారెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

పార్టీ నిర్ణయం శిరోధార్యం

- ఇన్‌చార్జ్ పదవి తొలగింపుపై ఎంఎల్‌సి

హిందూపురం,

జూలై 5 ప్రభాతవార్త

నాతో సహా పార్టీ నిర్ణయం అందరికి శిరోధార్యమని ఎం ఎల్‌సి ఇక్బాల్ స్పష్టం చేశారు. ఆ పార్టీ హిందూపురం నియో జకవర్గం ఇన్‌చార్జ్ పదవి తొల గించిన అనంతరం బుధ వారం ఉదయం ఆ అంశంపై స్పందిం చారు. కొత్త ఇన్‌చార్జ్‌గా దీపికాను పార్టీ నియమించిందని 2024 ఎన్నికల్లో హిందూపురంలో పార్టీ జెండా ఎగురవేసేందుకు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. తాను నాలుగేళ్లుగా హిందూపురం నియోజ కవర్గం ప్రజలకు మేలు చేసేందుకు వారి బాగోగులు చూసేందుకు సాయశక్తు లా కృషి చేశానన్నారు. ఇందులో ఏవైనా లోపాలు జరిగి వుండవచ్చని అంగీకరించారు. ఈ ప్రాంత ప్రజలు సంతోషంగా వుండాలని ఆకాంక్షించారు. తన వ్యక్తిగత పనులపై కొద్ది రోజుల పాటు హైదరాబాద్‌కు వెళుతున్నానని తిరిగి ఇక్కడికి వస్తానన్నారు. ఇక్బాల్ ఇక్కడ లేడు అని ఎవరు అధైర్యప డాల్సిన అవసరం లేదన్నారు. ఎంఎల్‌సిగా వుంటానని తమ పార్టీ నాయకు లు, కార్యకర్తల బాగోగులు చూసుకుంటానని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశా రు. ఏది ఏమైనప్పటికి రానున్న ఎన్నికల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. అనంతరం ఎంఎల్‌సి బెంగుళూరు మీదుగా హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

హిందూపురం నుండి బయలుదేరుతూ మాట్లాడుతున్న ఎంఎల్‌సి

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

- అర్హత ఉన్న ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదు - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

పెనుకొండ, జులై 5 ప్రభాతవార్త

పేదవాడికి మంచి చేయాలని ఆలోచిస్తున్న ప్రభుత్వం మనది. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదన్నది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన. జగనన్న సురక్ష ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని నగరంలోని సచివాలయం-3లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యలకు పరిష్కా రం చూపాలని, ఇదే సమయంలో ఇంకా ఎక్కడైనా సమస్యలుంటే వాటి పరిష్కా రం కోసం జగనన్న సురక్ష చేపడుతున్నామన్నారు. 11 రకాల ప్రభు త్వ సేవలను ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. ఇన్నాళ్లు సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు బాగా పని చేశారని, అదే స్ఫూర్తితో ముందుకెళ్లాల న్నా రు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాల మీదే పథకాలు, ప్రభుత్వ సేవలు అందే పరిస్థితి ఉండేదన్నారు. వైసీపీ అధికా రంలోకి వచ్చాక కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉంటే చాలు పథకాలు అందిస్తున్నామన్నారు. ఏ రాష్ట్రం లోనూ ఇలాంటి పరిస్థితి లేదని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉండ డం వల్లే ఇది సాధ్య మవు తోందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు, ఎంతో మంది ముఖ్యమంత్రులు పని చేశార ని, ఇప్పుడు అందుతున్న విధ ంగా సంక్షేమ పథకాలు ఆనా డు అందలేదన్నారు. ఏదైనా సమస్య వస్తే తప్పించుకునే పరిస్థితి గతంలో ఉండేదని, ఇప్పుడు జల్లెడ పట్టి మరీ సమస్యలు పరిష్కరి స్తున్నట్లు చెప్పారు. సీఎం జగన్‌మో హన్‌రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్ వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, పట్టణ పార్టీ కన్వీనర్ నరసింహులు, కౌన్సిలర్లు రఘునా థరెడ్డి, మహమ్మద్, నాయకులు వైశాలి జయప్ప రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసా రథులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను అందిస్తున్న ఎంఎల్‌ఏ

నేడు చిన్నమట్ల గొందిలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పర్యటన

శింగనమల, జులై 5 ప్రభాతవార్త

నేడు (గురువారం) ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మండల పరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామంలో పర్యటించనున్నారు. కావున ఈ కార్యక్రమానికి వైసీపీ మండల నాయకులు కన్వీనర్, ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైఎస్‌ఆర్‌సిపి ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలన్నారు.

ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి

జెఎన్‌టియు అభివృద్ధికి పూర్వపు విద్యార్థుల సేవలు మరువలేనివి - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ,

జులై 5 ప్రభాతవార్త

జెఎన్‌టియు అభివృద్ధికి పూర్వపు విద్యార్థులు అంది స్తున్న సహకారం మరువలే నిదని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ కొనియాడారు. జెఎన్‌టి యుఎ అల్యుమిని అతిథి గృహ లో బుధవారం పూర్వపు విద్యా ర్థి శంకర్‌నారాయణ, యూని వర్సిటీ అధికారులతో కలిసి విసి రంగ జనార్ధన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా విసి రంగజనార్ధన్ మాట్లాడుతూ.. జెఎన్‌టి యుఎ కళాశాలకు పూర్వపు విద్యార్థులు కొండంత అండగా నిలుస్తున్నా రన్నారు. రాబోవు కాలంలో పూర్వపు విద్యార్థుల సహకారంతో కళాశాలను మరింత అభివృద్ధి పతంవైపు తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. పూర్వపు విద్యార్థి శంకర్‌నా రాయణ మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధికి తమవంతు చేయూత అందిస్తా మని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యార్థులకు కౌన్సిలర్‌ను ఏర్పాటు చేస్తామని విద్యార్థులందరికీ సదరు కౌన్సిలర్ దిశ నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. టెక్నాలజీ ఎచ్చేంజ్‌పైన వివిధ ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ వర్సిటీలతో సత్సంబంధాలలో మరింత ముందుకు తీసుకెళ్తామని భరసా ఇచ్చారు. ప్రధానంగా సివిల్ సర్వీస్ పరీక్షలకు విద్యార్థులకు అవసరమైన శిక్షణను అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్, ఓటిపిఆర్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, జెఎన్‌టియుఎ ప్రిన్సిపాల్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థులతో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

మప్రతి ఇంటా జగనన్న సంక్షేమ పాలనపై పోగడ్తలు

- గడప గడపకు విశేష స్పందన

గుమ్మగట్ట,జూలై 5,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేయ పథకాలకు అర్హత కలిగిన ప్రజల చెంత